క్లుప్తంగా

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సండ్ర



మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ నుంచి ఉత్తర్వులు అందుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యే

సత్తుపల్లి: సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు విచ్చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, హోంమంత్రి మహమూద్ అలీని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆహ్వానించారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన మంత్రులను కలిశారు. అలాగే, సత్తుపల్లి పట్టణాభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నుంచి కేటాయించిన రూ.5 కోట్ల మంజూరు ఉత్తర్వులను ఎంపీ బండి పార్థసారథిరెడ్డితో కలిసి తీసుకున్నారు.

కేన్సర్‌పై అవగాహన

సత్తుపల్లిటౌన్: కేన్సర్ వ్యాధిపై అవగాహన అవసరమని సత్తుపల్లి సీనియర్ సివిల్‌జడ్జి పి.అరుణకుమారి అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా కేన్సర్‌పై హైద్రాబాద్‌కు చెందిన డాక్టర్ మల్లిక్ సింగరాజుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ వారంలో ఐదురోజులు తప్పని సరిగా రోజుకు 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్‌జడ్జి ఆయేషాసరీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడే శ్రీనివాసరావు, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, డాక్టర్ స్రవంతి, డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్, న్యాయవాదులు భాష, సీతారామయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

సత్తుపల్లిటౌన్: జాతీయ వ్యాధి నిరోధక టీకాల వివరాలను ఎప్పటికప్పుడు యూవిన్ పోర్టల్‌లో నమోదు చేయాలని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్ అన్నారు. స్థానిక డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో శనివారం ఏఎన్‌ఎంలకు యూవిన్‌పోర్టల్ నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యుడు చింతా కిరణ్‌కుమార్, సీహెచ్‌ఓ ప్రమీలారాణి, హెచ్‌వీ అన్నమ్మ, సిబ్బంది శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణపై టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీపీ హైమావతి, ఎంపీడీఓ జయరాం, ఎంఈఓ రాములు పాల్గొన్నారు.

‘ఆశ’ల సమస్యలు పరిష్కరించాలి

చింతకాని: ఆశ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మడుపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యాధికారి వెంకటేశ్వర్లుకు ఆశ కార్యకర్తలు శనివారం సమ్మె నోటీసును అందించారు. ఈ నెల 25న చేపట్టే సమ్మెలో ఆశ కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు కొప్పెర కమల, ఈశ్వరి, ఉమ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చింతకాని: అనారోగ్యంతో బాధపడుతున్న చింతకానికి చెందిన కొడవకంటి వెంకయ్యకు సీపీఎం మండల కార్యదర్శి గోపాలరావు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.29,500ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు ఉపేందర్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సేవాభావాన్ని అలవర్చుకోవాలి

కారేపల్లి: విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. శనివారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జయప్రకాశ్, మోహన్, అధ్యాపకులు వనిత, రమ, కవిత, కృష్ణవేణి, పార్థసారధి, యాకయ్య, లక్ష్మీనారాయణ, రాంబాబు, బాబురావు, ఖాసీం పాల్గొన్నారు.

జేవీఆర్ కళాశాల విద్యార్థుల అధ్యయనం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం విద్యార్థులు శనివారం స్థానిక టీఎస్ఎఫ్‌డీసీ బ్యాంబూ టింబర్‌డిపో, సామిల్లులను సందర్శించారు. కలప నిచ్చే మొక్కలపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరావు, అధ్యాపకులు డాక్టర్ కె.విజయ్‌కుమార్, సామిల్లు యజమాని గోపికృష్ణ, నర్సింహారావు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు, నిమజ్జనాలు

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలాల్లోని అన్ని గ్రామాల్లో శనివారం గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలతో పాటు సిద్దిబుద్ది, వినాయక కల్యాణం, సరస్వతి పూజ, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ దేవతల వేషధారణలో కొందరు మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో గణపతుల నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



తల్లాడ: కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు



మధిర: సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



వైరా: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్



వైరారూరల్: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్



సత్తుపల్లిటౌన్: గణపతికి పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కె.మహేష్, తదితరులు



తల్లాడ: కుర్నవల్లిలో.. గ్రామ దేవతల వేషధారణతో గణనాథుడి ఊరేగింపు



ఎర్రుపాలెం: గణేష్ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు



కల్లూరు: సరస్వతి పూజ చేస్తున్న చిన్నారులు



మధిరలో నృత్యం చేస్తున్న టీచర్స్ కాలనీ మహిళలు

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

సత్తుపల్లి: సమాజంలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యాన విద్యార్థులు అప్రమత్తంగా మెలగాలని ఖమ్మం సీపీ విష్ణు ఎస్.వారియర్ సూచించారు. మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మాదకద్రవ్యాల నిషేధంపై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సదస్సులో సీపీ మాటాలడుతూ మాదవ ద్రవ్యాల అమ్మినా, ఉపయోగించినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈమేరకు విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరిస్తూ మంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. అలాగే, సోషల్ మీడియా వినియోగం, సైబర్ క్రైం, ర్యాగింగ్‌పై అవగాహన పెంచుకోవాలని సీపీ తెలిపారు.



మాట్లాడుతున్న సీపీ విష్ణు ఎస్.వారియర్

ఈ సమావేశంలో కల్లూరు ఏసీపీ బి.రామనుజం, సీఐ మోహన్‌బాబు, కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఊట్కూరి శేషారత్నకుమారి, హెచ్‌ఓడీలు డాక్టర్ కె.మీరాసాహెబ్, ఎన్ఎస్ఎస్ పీఓ సీతారాములు పాల్గొన్నారు.

క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయి

ముగిగొండ: క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని సీఎంఓ రాజశేఖర్ అన్నారు. మండలంలోని మేడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్ మండల స్థాయి బాలుర అథ్లెటిక్ పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్, సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ రమేష్, క్రీడల కన్వీనర్ నాగేశ్వరరావు, కార్యదర్శి కృష్ణయ్య పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ..

తల్లాడ: గత మూడు రోజులుగా డాన్‌బోస్కో పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలలో సీనియర్ కబడ్డీ బాలుర విభాగంలో బాలభారతి విద్యాలయం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. శనివారం జూనియర్ వాలీబాల్ విభాగంలో ద్వితీయ బహుమతిని, అథ్లెటిక్స్‌లో వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు ఎనిమిది సాధించారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంఈఓ ఎస్.దామోదర ప్రసాద్, కేఎస్‌ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, సైదా, కళాశాల ప్రిన్సిపాల్ రామారావు అభినందించారు.

గొర్రెల యూనిట్లు పంపిణీ

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామంలో యాదవులకు రెండోవ విడత గొర్రెల యూనిట్లను మండల పశువైద్యాధికారి రామ్‌జీ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొండలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, పశువైద్య సిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఎర్రుపాలెం/కొణిజర్ల: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎసీడీపీఓ ఉషారాణి, ఇన్‌చార్జ్ హెచ్‌ం వెంకట్రామిరెడ్డి తెలిపారు. శనివారం పోషణ మాసం సందర్భంగా ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో, కొణిజర్ల మండలంలోని బస్వాపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో.. కిషోర బాలికలకు రక్తపరీక్షలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహాలక్ష్మి, వైద్యాధికారి రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గీతాబాయి, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు వినోద, అరుణకుమారి, యోగేశ్వరి, రాధ, ఆదిలక్ష్మి, శిరీష, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కల్లూరురూరల్: కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ నాయకుడు కొండూరి సుధాకర్ అన్నారు. మండలంలోని పెద్దకోరుకొండి, మర్లపాడు గ్రామాల్లో శనివారం విస్తృతంగా పర్యటించారు. కార్యక్రమంలో జనార్దన్, కిరణ్‌కుమార్, సురేష్, రామిరెడ్డి, నాగరాజు, శ్రీను, వెంకటేశ్వర్లు, సంజయ్, వెంకటరత్నం, మైబు, నేపాల్, వీరబాబు పాల్గొన్నారు.

గురుకులంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన



ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

వైరా: వైరాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను రిటైర్డ్ ఎంపీడీఓ నవాబ్ పాషా ప్రారంభించారు. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో భాగంగా విద్యార్థినులు మానవ శరీర భాగాలు, కాంతి పరివర్తనం, కాంతి వక్రీభవనం, జలాంతర్గామి, మైక్రోసోప్, గ్రహణాలు, కాలాలు ఎలా ఏర్పడతాయనే అంశాల మీద ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ రత్నమాల, జూనియర్ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకురాలు ఈశ్వరి, అగస్త్య ఇంటర్నేషన్ ఫౌండేషన్ ప్రతినిధులు రేపాకుల జగన్నాథం, చైతన్య, రథసారథి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కల్లూరు: కల్లూరులో అనారోగ్యానికి గురైన గంగుల వెంకటేశ్వర్లు, పద్మ దంపతులను, గోకవరంలో ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్న గుమ్మా రామకృష్ణను డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కల్లూరు సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, నాయకులు నరసింహారావు, రాంబాబు, సుబ్బారావు, రవి, నారాయణరావు పాల్గొన్నారు.

శంకర్‌రెడ్డి కుటుంబానికి..

వేంసూరు: మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, సీడీసీ డైరెక్టర్ పుచ్చాలకాయల శంకర్ రెడ్డి మాతృమూర్తి మంగతాయారు ఇటీవల మృతి చెందగా శనివారం డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట హరిబాబు, కోటయ్య, కొండలరావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

చింతకాని: మండలంలోని చినమండవకు చెందిన నాగారపు వెంకటనారాయణ (55) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా ఆయన కడుపునొప్పితో బాధపడుతూ తాళలేక మద్యం సేవిస్తున్నాడు. శుక్రవారం కూడా కడుపునొప్పి రావడంతో గడ్డి మందు తాగాడు. కుటుంబీకులు ఖమ్మం ఆస్పత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు.

బైక్ అదుపు తప్పి యువకుడికి గాయాలు

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం–వెంకటాపురం గ్రామాల మధ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఏపీ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా జుజ్జూరుకు చెందిన సురేష్ స్వగ్రామం నుండి జమలాపురం మీదుగా మైలవరం వెళ్తుండగా మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడ్డాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

కొణిజర్ల: వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన సావిత్రమ్మ, విజయ తల్లికూతుర్లు ఖమ్మం ఆస్పత్రికి వెళ్లి కాలుకి కట్టు విప్పించుకొని తిరిగి వస్తుండగా ఖమ్మం వస్తున్న కారు తనికెళ్ల సమీపంలో ఢీకొంది. ఈ సంఘటనలో ఇరువురు మహిళలకు గాయలయ్యాయి. ఇదే సమయంలో ఖమ్మం వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి వారికి నగదు ఇచ్చి వాహనంలో ఎక్కించి ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తికి గాయాలు..

బోనకల్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన బోనకల్ టూ ముష్టికుంట్ల ప్రధాన రహదారిపై శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. చింతకాని మండలం చిన్నమండవకు చెందిన గంగుల నాగరాజు బోనకల్ మండలం చిన్నమండవ వెళ్తున్నాడు. రోడ్డుపై ఉన్న పెద్దగుంతను చూసుకోక పోవడంతో అదుపుతప్పి కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. 108లో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

13వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె



మధిర: చెట్ల కింద భోజనం చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

మధిర/సత్తుపల్లిరూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకుంది. మధిర తహసీల్ వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్ మండలాలకు చెందిన అంగన్‌వాడీ ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఇళ్ల నుంచి భోజనం తెచ్చుకొని సమీపంలో ఉన్న చెట్ల కింద కూర్చుని భోజనాలు చేస్తున్నారు. ఈ సమ్మెకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క సంఘీభావం తెలిపారు. అదే విధంగా సత్తుపల్లిలోని సమ్మె శిబిరం ఎదుట రహదారిపై అంగన్‌వాడీలు ఒంటికాలిపై నిల్చుని నిరసన తెలిపారు. ఈ సమ్మెకు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండు, రంగారావు, జాజిరి శ్రీనివాస్, సీఐటీయూ అనుబంధ హోటల్ వర్కర్స్ యూనియన్ నేత మీసాల వెంకటరావు, తుంగా శేషయ్యలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో నవచైతన్య స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గాదె నర్సింహారెడ్డి, అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం నాయకురాలు చావా పద్మ, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు వి.సుశీల, పి.ఉదయశ్రీ, ఎస్.జీవమ్మ, పద్మ, రామేశ్వరి, పుష్పకుమారి, నాగేంద్ర, షకీనా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి



వైరా: ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

వైరా: సమస్య పరిష్కారానికై అంగన్‌డీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు సీహెచ్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు శనివారం వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపట్టారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీఐటీయూ, సీపీఎం, సీపీఐ నాయకులు గోపాలరావు, సురేందర్, రాములు, నాగేశ్వరరావు, అశోక్, రాఘవరావు తదిరుతలు మద్దతు తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

తల్లాడ/సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని.. శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తల్లాడ ఎంఈఓ కార్యాలయం వద్ద, సత్తుపల్లిరూరల్ మండలంలో వంట కార్మికులు మోకాళ్లపై కూర్చుని ధర్నా నిర్వహించారు. వర్కర్లకు రావాల్సిన పెండింగ్, కోడిగుడ్డు బిల్లులు, పెంచిన గౌరవ వేతనం తక్షణమే ఇవ్వాలని ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామక్రిష్ణ, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాళ్లు లక్ష్మి, శిరోమణి, రాణి, మరియమ్మ, వెంకటమ్మ, పద్మ, సలీం, అలివేలు, కనకమ్మ, సీపీఐ మండల కార్యదర్శి రమేష్, తంబారపు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ, నాయకులు రామారావు, బసవయ్య, సీపీఐ మండల కార్యదర్శి యోబు, భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కె.వెంకమ్మ, ఎం.లక్ష్మి, ఎస్‌కే రహీమున్నీసా, జరీనా, వెంకటలక్ష్మి, నాగమణి, సీత, శ్యామల, వెంకటేశ్వరమ్మ, కనకదుర్గ, రాధమ్మ పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

భోజనం పెట్టకపోవడం అన్యాయం



విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: వారం రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకపోవడం అన్యాయమని ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని గంగారంలో ఉన్న శ్రీదాసరి వీరారెడ్డి జెడ్పీ పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. విషయం హెచ్‌ఎంకు తెలవడంతో ధర్నావద్దకు చేరుకుని.. సోమవారం నుంచి మధ్యాహ్న భోజనం అమలయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీంతో వారు ధర్నా విరమించారు. ఈ సందర్భంగా సందీప్‌గౌడ్ మాట్లాడుతూ.. సమస్య పరిష్కరించకపోతే భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, సాయిగోవర్ధన్, శ్రీను, లక్ష్మణ్, నరసింహా, మణి, కామేష్, దుర్గారావు, మారేష్, లింగారావు, తిరుపతి, పుల్లారావు, వినోద్, శివ, గోపి, శివరాం, శ్రీను, రవితేజ, హేమంత్, పోటు ఉమా, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

మధిరరూరల్/తల్లాడ/ఏన్కూరు/ముదిగొండ/వేంసూరు: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీలు శ్రీనివాసరావు, లలిత, పగుట్ల వెంకటేశ్వరరావు, సామినేని హరి ప్రసాద్, అరెం వరలక్ష్మి లు తెలిపారు. శనివారం అన్ని మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయాల్లో సీజనల్ వ్యాధులపై టాస్క్ ఫోర్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలతో పాటు హాస్టళ్లు, పాఠశాలల్లో నీటిని నిల్వ ఉంచొద్దని, కిటికీలకు జాలీలు అమర్చాలన్నారు. విద్యార్థుల, గ్రామస్తులకు శుభ్రతపై అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో, హాస్టళ్లలో పంచాయతీ, మున్సిపాలిటీ సహకారంతో ఫాగింగ్ చేయించాలన్నారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించాలన్నారు. నెలలో రెండు సార్లు వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓలు సిలార్ సాహెబ్, శ్రీదేవిలు, రమేష్, అశోక్‌కుమార్, వేణుమాధవ్, వైద్యాధికారి రత్న మనోహర్, తల్లాడ సర్పంచ్ సంధ్యారాణి, కొత్త పెద్ద పుల్లయ్య, వెంకటనరసింహారావు, ఈఓ ఉమారాణి, ఏపీఎం శ్రీనివాస్, రోజాకుమారి, సత్యావతి, అంజూబేగం, వైద్యులు అరుణాదేవి, ధర్మేందర్, పృథ్వీ నాయక్, సీడీపీఓ శారదాశాంతి, హాస్టళ్ల వార్డెన్లు, జెడ్పీటీసీ బాదావత్ బుజ్జీ, వైద్యాధికారి బి.రాములు, జెడ్పీటీసీ ఎం.సుమలత, తహసీల్దార్ రాజు, ఎంపీఓలు రంజిత్‌కుమార్, సూర్యానారాయణ, డాక్టర్ ఇందుప్రియ, విద్యుత్‌శాఖ ఏఈలు అంకారావు, కిషోర్, ఐకేపీ సీసీలు ప్రసాద్, షబ్బీర్ పాల్గొన్నారు.



మధిరరూరల్: మాట్లాడుతున్న ఎంపీడీఓ సిలార్ సాహెబ్

పారిశుద్ధ్యానికి కృషి చేయాలి

చింతకాని/వైరారూరల్: ప్రజల్లో సంపూర్ణ పారిశుద్ధ్యం అమలయ్యేలా అవగాహన కల్పించాలని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ అన్నారు. చింతకానిలో శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందంతో కళాజాతా నిర్వహించారు. అదే విధంగా వైరాలోని గన్నవరం జెడ్పీ పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కూరకుల సైదయ్య, పంచాయతీ కార్యదర్శి నాగశ్రీ, పంచాయతీ సిబ్బంది రమేష్ రెడ్డి, రామకృష్ణ, లక్ష్మణ్, సుధాకర్, ఐకేపీ ఏపీఎం తిరుమలరావు, సీసీలు భాస్కర్, నరేందర్ రెడ్డి, మమత, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా ర్యాలీ

కల్లూరు: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా కల్లూరులో రాజకీయ పార్టీలకతీతంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కల్లూరు కొత్తబస్టాండ్ నుంచి ఖాన్‌ఖాన్‌పేట వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు పట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. చంద్రబాబు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాధాకృష్ణమూర్తి, డాక్టర్ సోమలింగారెడ్డి, రంగారావు, శ్రీనివాసరావు, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ రఘు, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, చిట్టిబాబు, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, జనార్ధన్, మాధురి పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

బోనకల్: బీహార్ రాష్ట్రం బెగుసరాయిలో ఈ నెల 28 నుంచి అక్టోబర్ 1 వరకు జరిగే.. అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా పిలుపునిచ్చారు. శనివారం బోనకల్ మండలకేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ మహాసభల్లో బీజేపీ అనుసరిస్తున్న విద్యావ్యతిరేక సంస్థలపై సుదీర్ఘంగా చర్చిస్తామని అదే విధంగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు పట్ల కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ జిల్లాకు ఒక నవోదయ పాఠశాల, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ట్రిబుల్ ఐటీ ఐఐఎం గిరిజన యూనివర్సిటీ లాంటి అనేక విద్య సంస్థలు తెలంగాణలో నెలకొల్పకుండా విద్యార్థి లోకానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకుడు యంగల ఉజ్వల్ చరణ్, మండల నాయకులు మణికంఠ నవీన్ కళాశాల విద్యార్థులు గోపి, ఉపేంద్ర, సాయి, గణేష్, అశోక్, వెంకట్ ,నరేంద్ర, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు